## 15వ అధ్యాయము

# దైవికమైన స్వస్థత

దైవికమైన స్వస్థత అను అంశం వివాదకరమైనప్పటికీ, పరిశుద్ధ లేఖనములో అనేక చోట్ల ప్రస్తావించబడింది. వాస్తవానికి పరిశుద్ధ గ్రంథములో మరిముఖ్యంగా నాలుగు సువార్తలలో పదియవ భాగమంతా యేసు ప్రభు చేసిన స్వస్థత పరిచర్య గురించి వ్రాయబడివున్నది. దైవ సంబంధమైన స్వస్థత వాగ్దానములు పాత నిబంధనలో మరియు నూతననిబంధనలోని సువార్తలలో మరియు పత్రికలలో వ్రాయబడియున్నవి. మన విశ్వాసమును బలపరిచే లేఖనములు అనారోగ్యంగా వున్న వారిని ధైర్యపరుస్తుంది.

దేవునికి పూర్తిగా సమర్పించుకున్న నిజమైన శిష్యులువున్న సంఘములలో ఎక్కువగా స్వస్థతలు జరుగుతాయని సాధారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిప్రాయము. ఎక్కడైతే సంఘము నులువెచ్చగా ఉంటుందో అక్కడ దైవసంబంధమైన స్వస్థతలు జరుగుట చాలా అరుదు.[56] ఇవన్నియు మనలను ఆశ్చర్యపరచనవసరము లేదు, కలవరపరచ నవసరము లేదు. ఎందుకనగా యేసు **విశ్వాసులకు** ఒక వాగ్దానము చేసాడు, ‘‘రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని’’ వారితో చెప్పెను (మార్కు 16:18). యేసు వాగ్దానంచేసినట్లుగా విశ్వాసులలో కనబడే ఆ సూచక క్రియల ప్రకారం మనం సంఘాలను పరీక్షించినచో అనేక సంఘాలలో విశ్వాసుల కొరత ఉన్నట్లుగా తేలుతుంది:

> మరియు మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును, నమ్మని వానికిశిక్ష విధింపబడును. నమ్మిన వారి వలన ఈ సూచక క్రియలు కనబడును. ఏవనగా, నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు. క్రొత్త భాషలు మాటలాడుదురు. పాములను ఎత్తిపట్టు కొందురు మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను (మార్కు 16:15-18).

శిష్యులను చేయు పరిచారకుడు తన తలాంతున్నియు ఉపయోగించి క్రీస్తు చేసిన ఆ సంపూర్ణమైన పరిచర్యను అనుసరించి పాటించి దైవ సంబంధమైన స్వస్థతకు పాటు పడతాడు. దైవికమైన స్వస్థత దేవునిరాజ్యానికి రెండు విధాలుగా సహాయపడుతుందని అతనికి తెలుసు. మొదటిగా స్వస్థత అద్భుతాలు సువార్త ప్రకటించుటలో చాల ఉపయోగపడును. సువార్త

---

[56] ఉత్తర అమెరికాలోని కొన్ని సంఘాల్లో సేవకులు విశ్వాసులమని చెప్పుకొనే వారినుంచి తీవ్రమైన అభ్యంతరం ఎదుర్కొనుచున్నందున, ఈ అంశము గురించి మాట్లాడుటకు సంశయిస్తారు. యేసుకూడా కొన్ని సందర్భాల్లో ఇటువంటి అవరోధాలను ఎదుర్కొన్నాడు, అది ఆయన స్వస్థతపరిచర్యను చాలా ఆటంకపరిచింది (మార్కు 6:1-6).

గ్రంథాలను మరియు అపొ॥కార్యముల గ్రంథములను చదివిన వారికి ఇది అర్థమవుతుంది (కాని వేదపాఠశాలలో బాగా చదివి జ్ఞానం సంపాదించిన వారు దీనిని అర్థం చేసుకోలేకపోతున్నారు). రెండవదిగా మంచి ఆరోగ్యవంతులైన శిష్యులను వారి వ్యక్తిగత అనారోగ్యాలు సేవ చేయుటకు ఏమాత్రం ఆటంకపరచవు.

క్రీస్తు సంఘంలోని సభ్యులు తమకు స్వస్థత కావాలని కోరుకుంటున్న దానిని అందుకోలేక పోతున్నప్పుడు వారితో దైవసేవకుడు ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి. అతను, స్వస్థత బోధను వ్యతిరేకిస్తూ దానిని నమ్మని వారిని ప్రోత్సహిస్తూ చాలా సున్నితంగా వారికి బోధించాలి. ఆ సమయములో దైవజనుడు ఈ రెండు విధానాలలో ఏదోఒకటి ఎంపిక చేసుకోవలసివుంటుంది: అందులో ఒకటి ఏదనగా అతను దైవికమైన స్వస్థతను గూర్చిన సందేశాన్ని చెప్పటం మానుకోవాలి, అప్పుడు ఎవ్వరికీ కోపం రాదు, ఎవ్వరూ స్వస్థతపొందరు. రెండవది, అతను ఈ అంశంపై అందరికి ఇష్టం కలిగేలా బోధించవచ్చు, అప్పుడు కొంతమందికి కోపం వచ్చినా తక్కిన వారు స్వస్థతపడే అవకాశం వుంది. వ్యక్తిగతంగా నేను రెండవ మార్గాన్ని ఎంచుకున్నాను, ఎందుకనగా అది యేసు క్రీస్తు యొక్క మాదిరిని పోలివున్నది.

## సిలువ మీద స్వస్థత

యెషయ యాభైమూడవ అధ్యాయములో దైవానుసారమైన స్వస్థత గురించి ధ్యానించుట చాలా మంచిది, ఈ అధ్యాయముతో ప్రారంభిద్దాం, ఇది యేసుక్రీస్తును గూర్చిన ప్రవచనమని అందరికీ తెలుసు. పరిశుద్ధాత్మ ప్రేరేపణ ద్వారా యెషయా ప్రవక్త యేసు క్రీస్తు సిలువ శ్రమలను, ఆయన చేసిన త్యాగపూరితమైన మరణమును వివరించాడు:

> నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను, మన వ్యసనములను వహించెను. అయినను మొత్తబడినవాని గాను దేవుని వలన బాధింపబడిన వానిగాను శ్రమ నొందినవానిగాను, మనమతనిని ఎంచితిమి. మన అతిక్రమ క్రియలను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషమునుబట్టి అతడు నలుగగొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది. మనమందరము గొఱ్ఱెలవలె త్రోవతప్పి పోతిమి మనలో ప్రతివాడును తన కిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మన యందరి దోషమును అతని మీద మోపెను (యెషయా 53: 4-6).

పరిశుద్ధాత్మ ప్రేరేపణచేత యెషయా ప్రవక్త యేసు మన ***శ్రమలను బాధలను*** భరించెను అని వ్రాసాడు. ఆదిమ హెబ్రీ భాషలో అనువాదము చూసినట్లయితే యేసు క్రీస్తు మన ***రోగములను, వ్యసనములను*** భరించెను అని వ్రాయబడియున్నది.

హెబ్రీ భాషలో 'చోయి'' అన్న పదము యెషయా 53:4లో వున్న ***రోగములు*** అని తర్జుమా చేయబడింది. ఇది ద్వితీ 7:15, 28:61 ; 1 రాజులు 17:17; 2 రాజులు 1:2 ; 8:8

మరియు 2దిన 16:13; 21:15లో చూస్తాం. ఈ సందర్భములన్నిటిలో ఇది అనారోగ్యము లేక రోగములుగ తర్జుమా చేయబడింది.

***విచారములు*** అనే మాట హెబ్రీలో ***మాకబ్*** అంటారు. ఇదే మాట యోబు గ్రంథములో 14:22 మరియు యోబు 33:19లో వ్రాయబడింది. ఈ రెండు సందర్భాల్లో ఇది ***నొప్పిగా*** తర్జుమా చేయబడింది.

ఇవన్నియు ఈ విధంగా వ్రాయబడిన్నపటికి యెషయా 53:4లో సరైన పదాలను ఉపయోగిస్తూ వ్రాసాడు, "నిశ్చయముగా అతడు మన ***రోగములను*** భరించెను, మన ***వ్యసనములను*** వహించెను" ఇదే విషయాన్ని సువార్తలలో మత్తయి ప్రస్తావిస్తున్నాడు, "ఆయనే మన బలహీనతలను వహించుకొని మన ***రోగములను*** భరించెను" (మత్తయి8:17).

ఈ సత్యమును తోసిపుచ్చలేక యెషయా మన "ఆత్మీయ రోగము" గురించి మరియు "ఆత్మీయ బలహీనత" గురించి ప్రస్తావిస్తున్నాడు అని మనలను నమ్మించటానికి ప్రయత్నిస్తూవుంటారు. అయనప్పటకి మత్తయి వ్రాసిన దానిని బట్టి మనకు ఏకోశాన అనుమానం లేదు ఎందుకనగా అది మన ***శారీరక అనారోగ్యము*** మరియు ***బలహీనత*** గురించి ప్రస్తావిస్తున్నాడు. మత్తయి సువార్త వ్రాయబడిన దానిని మనం చదువుదాం:

సాయంకాలమైనప్పుడు జనులు దయ్యములు పట్టిన అనేకులను ఆయన యొద్దకు తీసుకొని వచ్చిరి. ఆయన మాటవలన దయ్యములను వెళ్ళగొట్టి రోగులనెల్లను స్వస్థపరచెను. అందువలన ఆయనే ***మన బలహీనతలను వహించుకొని*** మన రోగములను భరించెనని ప్రవక్తయైన యెషయా ద్వార చెప్పబడినది నెరవేరెను (మత్తయి 8:16-17). యేసు చెప్పిన శారీరక స్వస్థతలన్నీ యెషయా 53:4లోని ప్రవచన నెరవేర్పునకు నిదర్శనములని మత్తయి ప్రవచించాడు. అందుకని యేసు మన రోగములను మరియు మన వ్యసనములను బాధలను భరించెను అని యెషయా 53:4లో చెప్పినదాంట్లో సందేహమే లేదు.[57] యేసు మన ***పాపములను భరించెను*** అని వాక్యం చెప్పుచున్నది (యెషయా 53:4). అదేవిధంగా ఆయనక నిశ్చయముగా మన రోగములను మన వ్యసనములను ***భరించెను***. ఇది అనారోగ్యంగా వున్న ప్రతి వ్యక్తికి శుభసంతోషకరమైన వార్త. యేసు ప్రాయశ్చిత్తమైన త్యాగం మనకు ఆరోగ్యాన్ని మరియు రక్షణను అనుగ్రహించింది.

## ఒక ప్రశ్న అడగబడింది

అదే నిజమయితే మరి ఎందుకని అందరు స్వస్థతపడుటలేదు? అని కొందరు

[57] తాము గ్రహించి నమ్మినదానిని పట్టుకొని యేసు కపెర్నహూములో ఆ సాయంత్రం వేళ ప్రజలను స్వస్థపరచటం ద్వార యెషయా 53:4లోని ప్రవచనం పూర్తిగా నెరవేర్చినాడు అని చెబుతూ మనలను ఒప్పించటానికి చూస్తుంటారు. కాని యెషయా ఆయన మనరోగములను భరించెను, మన అతిక్రమములను బట్టి ఆయన గాయపరచబడెను అని చెబుతున్నాడు (యెషయా 53:4,5). ఎవరి అతిక్రమముల నిమిత్తం ఆయన గాయపరచబడెనో అదే ప్రజలయొక్క రోగములను ఆయన భరించెను. ఆయన మనరోగములను అతిక్రమములను భరించెను అని యెషయా 53లో చెప్పబడిన మెస్సయ్య ఇతనే అని కపెర్నహూములో యేసు చేసిన స్వస్థత పరిచర్య దీనిని బలపరుస్తున్నాయని మత్తయి మాత్రమే చెబుతున్నాడు.

ప్రశ్నిస్తుంటారు. ఈ ప్రశ్నకు జవాబు మరొక ప్రశ్నే జవాబు: మరి ఎందుకని అందరూ తిరిగి జన్మించుట లేదు? దీనికిజవాబు ఏమనగా, వారు దేవుని వాక్యం వినివుండరు, లేదా వినిననూ దానిని నమ్మివుండరు. అందుకని ప్రతి వ్యక్తి తన విశ్వాసమును బట్టి స్వస్థత పొందుతాడు. అనేకమంది యేసు వారి రోగమును భరించెను అన్న అద్భుతమైన సత్యసువార్తను వినివుండరు; మరికొందరు ఇది వింటారు కాని తిరస్కరిస్తారు.

రోగముల పట్ల తండ్రియైన దేవుని వైఖరి తన కుమారుడైన యేసుక్రీస్తు పరిచర్య ద్వారా బయలుపరచబడింది. క్రీస్తు తన గురించి ఇలా సాక్ష్యమిస్తున్నాడు:

> కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను, తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు ఆయన వేటిని చేయునో వాటినే కుమారుడును అలాగే చేయును (యోహాను 5:19)

ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యున్నాడు అని హెబ్రీ పత్రికలో వ్రాయబడివున్నది (హెబ్రీ 1:3). రోగుల యెడల తండ్రియొక్క వైఖరి మరియు యేసుయొక్క వైఖరి ఒక్కటేనా అన్న ప్రశ్నకు తావేలేదు.

యేసు వైఖరి ఏలావున్నది? స్వస్థతనిమిత్తం తనయొద్దకు వచ్చిన వారిని ***ఎవ్వరినీ*** ఆయన ***ఒక్కసారి*** కూడా కాదనలేదు. ***ఏఒక్కసారి*** కూడా “నీవు స్వస్థపడుట దేవుని చిత్తము కాదు కాబట్టి నీవు ఈ రోగమును భరించాల్సిందే” అని ఎప్పుడూ చెప్పలేదు. ఆయన యొద్దకు వచ్చిన వారందరినీ ఆయన ***ఎప్పుడూ*** స్వస్థతపరుస్తూవచ్చాడు. వారు స్వస్థతపొందిన పిదప వారి విశ్వాసము వలననే వారు స్వస్థతపొందారు అని చెప్పుచువచ్చాడు. పరిశుద్ధ లేఖనము దేవుడు మార్పులేని వాడు అని ప్రకటిస్తున్నది (మలాకి 3:6) మరియు యేసు, “నిన్న, నేడు నిరంతరము ఏకరీతిగావున్నాడని” వ్రాయబడింది (హెబ్రీ 13:8).

## స్వస్థత ప్రకటించబడింది

దురదృష్టవశాత్తు రక్షణ ఈరోజుల్లో కేవలం పాపక్షమాపణకే కుదించబడింది. కాని గ్రీకు పదములు అన్నియు రక్షణ, రక్షించబడుట అనే మాటలు కేవలం క్షమాపణకు మాత్రమే కాదుగాని సంపూర్ణమైన విడుదల మరియు స్వస్థత అని కూడా చెప్పబడుతోంది.[58] బైబిలులోని ఒక వ్యక్తి సంపూర్ణ రక్షణను పొందటం మనం చూద్దాం. తన పట్టణములో పౌలు సువార్తను బోధించునప్పుడు ఇతడు తన విశ్వాసము ద్వార స్వస్థతను పొందుతాడు.

> వారా సంగతి తెలిసికొని లుకయొనియలోని పట్టణములగు లుస్త్రకును దేర్బేకును చుట్టుపట్లవున్న ప్రదేశమునకును పారిపోయి అక్కడ సువార్త

[58] ఉదా: రక్త స్రావముగల స్త్రీతో యేసు చెబుతున్నాడు, “అందుకాయన-కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెను, సమాధానము గలదానవై పొమ్ము; నీ బాధ నివారణయై నీకు స్వస్థత కలుగుగాక అని ఆమెతో చెప్పెను(మార్కు 5:34). “స్వస్థపరచెను” అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం (సోజో) క్రొత్త నిబంధనలో పదిసార్లు కనబడగా, ఇదే పదము “రక్షణ” లేక “రక్షింపబడుట”గా తర్జుమా చేయబడింది.“కృపచేత మీరు రక్షింపబడియున్నారు” (ఎఫెసీ 2:5) శారీరక స్వస్థత అనే అర్థమునిచ్చే ఈ గ్రీకు పదము ఎక్కువగా “రక్షింపబడుట”గా తర్జుమా చేయబడింది

ప్రకటించు చుండిరి. లుస్త్రలో బలహీన పాదములుగల యొకడుండెను. అతడు పుట్టినది మొదలుకొని కుంటివాడై యెన్నడును నడవలేక కూర్చుండి యుండువాడు. అతడు పౌలు మాట్లాడుట వినెను. పౌలు అతని వైపు తేరి చూచి స్వస్థత పొందుటకు అతనికి విశ్వాసముండెనని గ్రహించి నీ పాదములు మోపి సరిగా నిలువు మని బిగ్గరగా చెప్పినప్పుడు అతడు గంతులు వేసి నడవసాగెను (అపొ 14:6-10).

ఇక్కడ ఓ విషయం గుర్తించాలి, పౌలు "సువార్తను" బోధిస్తున్నప్పటికీ అందులో తన హృదయములో విశ్వాసం కలిగించే అంశమేదో అతను విన్నాడు, తద్వార తన స్వస్థతను పొందాడు. పౌలు బోధించే సమయంలో కేవలం యేసు చేసిన స్వస్థత పరిచర్య గురించి వినివుండవచ్చు. విశ్వాసముతో ఆయన యొద్దకు వచ్చిన వారిని స్వస్థతపరిచాడనే వర్తమానం విన్నాడు. బహుశా పౌలు, యేసు మన పాపములను భరించెను అన్న యెషయా ప్రవచనము కూడా ప్రస్తావించి వునింటాడు. మనకు తెలియదు, కాని "వినుట వలన విశ్వాసము కలుగును" (రోమా 10:17)అని చెప్పబడింది కనుక, ఎక్కడో తన హృదయములో తాను స్వస్థత పడతాను అనే విశ్వాసం ఉద్భవించింది. పౌలు చెప్పిన దానిలో అతను పూర్తిగా నమ్మి విశ్వసించాడు. తాను ఆ పక్షవాతంతో అలాగే బాధపడుతూ వుండటం దేవుని చిత్తంకాదు అన్న విషయాన్ని అతను పౌలు మాటల ద్వార నమ్మాడు.

పౌలు కూడా అతను స్వస్థత పడుట దేవునికి ఇష్టమని నమ్మివుంటాడు లేకపోతే పౌలు మాటలు అతనిలో స్వస్థతపరిచే విశ్వాసాన్ని కలుగజేసివుండేవి కావు లేకపోతే అతనిని లేవమని చెప్పేవాడు కాదు. పౌలు అందరి బోధకులవలె, "అందరూ స్వస్థపడుట దేవుని చిత్తము కాదు" కాదు అని చెప్పివుంటే ఏమి జరిగివుండేది? అతనికి అంత విశ్వాసము కలిగివుండేది కాదు. దీనిని బట్టి ఈ రోజుల్లో చాలామంది ఎందుకు స్వస్థతపడుటలేదో అర్థమవుతోంది. ఈ బోధకులు ప్రజల్లో విశ్వాసాన్ని బలపరిచే బదులు అపనమ్మకాన్ని కలిగిస్తున్నారు.

ఈ వ్యక్తి తన **విశ్వాసమును** బట్టే స్వస్థతపొందాడు అన్నది మరోసారి గుర్తుంచుకోండి. అతడు నమ్మలేకపోయినట్లయితే ఇంకా ఆ ఊచకాళ్ళు చేతులతో పడివుండేవాడు. తాను స్వస్థతపడాలి అన్నది దేవుని చిత్తమైనప్పటికీ ఆ సమయములో ఇంకా అనేకమంది రోగులుండి వుండవచ్చు కాని ఎవ్వరూ స్వస్థత పొందినట్లుగా మనకు వ్రాయబడలేదు. అయితే ఎందుకని వారందరూ స్వస్థత పొందలేదు? ఆ గుంపులోవున్న వారందరూ ఆ రోజు రక్షణ పొందలేదు మారుమనస్సు పొందలేదు. పౌలు వర్తమానాన్ని వారు విశ్వసించనందున వారు స్వస్థత పొందలేదు.

కొంతమంది ప్రజలు ఎప్పటికీ స్వస్థతపొందుటలేదు అని ఇది దేవుని చిత్తము కాదేమో అనే నిర్ధారణకు రాకూడదు. కొంతమంది తిరిగి జన్మించుట లేదు అని అందరూ తిరిగి జన్మించుట దేవుని చిత్తము కాదేమో అని అనుకోకూడదు. ప్రతి విశ్వాసి రక్షణ పొందాలంటే

చెప్పబడుతున్న సువార్త తనకే అని విశ్వసించాలి మరియు ప్రతి వ్యక్తి తాను స్వస్థతపొందాలంటే సువార్తను విశ్వసించాలి.

## స్వస్థతపరచుట దేవుని చిత్తమనటానికి మరొక సాక్ష్యం

దేవుడు ఇశ్రాయేలీయులతో చేసిన ఒడంబడికలో అనగా పాతనిబంధనలో శారీరక స్వస్థతకూడా చేర్చబడివుంది. నిర్గమము అయిన కొద్ది దినములకు దేవుడు ఇశ్రాయేలీయులకు ఒక వాగ్దానము చేసాడు.

మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి, ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడలన్నిటిని అనుసరించి నడిచిన యెడల, నేను ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములలో ఏదియు మీకు రానియ్యను. నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే అనెను (నిర్గమ 15:26).

దేవునితో ఇశ్రాయేలీయులు చేసుకున్న నిబంధనలో స్వస్థత చేర్చబడివున్నదని, అది ప్రజల విధేయత మీద ఆధారపడివున్నదని యదార్థవంతులు ఒప్పుకుంటారు (పౌలు 1కొరింథీ 11:27-31లో దీనిని స్పష్టం చేస్తూ, శారీరక ఆరోగ్యముకూడా మన విధేయత మీద ఆధారపడి వున్నదని' చెప్పాడు).

దేవుడు ఇశ్రాయేలీయులకు ఇట్లాకూడా వాగ్దానం చేశాడు:

> నీ దేవుడైన యెహోవానే సేవింపవలెను అప్పుడు ఆయన నీ ఆహారమును నా పానమును దీవించును. ***నేను నీ మధ్య నుండి రోగమును తొలగించెదను***. కడుపు దిగబడునదియు గొడ్డుదియు నీ దేశములోను ఉండదు. నీ దినము లెక్క సంపూర్తి చేసెదను (నిర్గమ 23:25-26)
>
> సమస్త జనులకంటె ఎక్కువగా నీవు ఆశీర్వదింప బడుదువు. నీలో మగవానికేగాని ఆడుదానికేగాని గొడ్డుతనముండదు, నీ పశువులలోనైన వుండదు. ***యెహోవా నీయొద్ద నుండి సర్వరోగములను తొలగించి***, నీ వెరిగియున్న ఐగుప్తులోని కఠినమైన క్షయవ్యాధులన్నిటిని నీకు దూరపరచి, నిన్ను ద్వేషించి వారందరిమీదికే వాటిని పంపించును (ద్వితీ 7:14-15)

పాత నిబంధనలో శారీరక స్వస్థత మనకు వ్రాయబడితే, మరి నూతననిబంధన పాత నిబంధనకన్నా మెరుగైనదని లేఖనాలు చెబుతుండగా దానిలో ఎందుకు వ్రాయబడలేదో ఆశ్చర్యమేస్తుంది.

> ఈయనయైతే ***ఇప్పుడు మరియొక్కువైన వాగ్దానములనుబట్టి నియమింపబడిన మరి యెక్కువైన నిబంధనకు*** మధ్యవర్తియై యున్నాడు గనుక మరి శ్రేష్ఠమైన సేవకత్వము పొంది యున్నాడు (హెబ్రీ 8:6)

## మరియొక రుజువు

బైబిలులో, అందరూ స్వస్థపడుట దేవుని చిత్తము అన్న అంశం మీద వివాదస్పదము లేని అనేక లేఖనములు ఉన్నాయి. అందులో ఒక మూడింటిని ఇక్కడ ఇస్తున్నాను.

> నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము, నా అంతరంగమునందున్న సమస్తమా ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము. నా ప్రాణమా,యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము. ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు, ***నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు*** (కీర్తన 103:1-3)

***మనదోషములన్నిటిని*** క్షమించును అనే వాగ్దానమునకు క్రైస్తవులెవరైన వివాదము రేపగలరా? లేదు. అదే విధంగా దేవుడు మన రోగములన్నిటిని కూడా స్వస్థపరుస్తాడు. అది ఆయన చిత్తము అని దావీదు విశ్వసించాడు.

> నా కుమారుడా నా మాటలను ఆలకింపుము. నా వాక్యములకు నీ చెవియొగ్గుము. నీ కన్నులయెదుట నుండి వాటిని తొలగిపోనియ్యకుము. నీ హృదయమందు వాటిని భద్రము చేసికొనుము. దొరికిన వారికి అవి జీవమును ***వారి సర్వ శరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును*** (సామెతలు 4:20-22).
>
> మీలో ఎవరైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను. వారు ప్రభువునామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థనచేయవలెను. ***విశ్వాస సహితమైన ప్రార్థన ఆరోగిని స్వస్థపరచును***, ప్రభువు అతని లేపును. అతడు పాపము చేసిన వాడైతే పాప క్షమాపణ నొందును (యాకోబు 5:14-15)

***రోగముగా వున్న వారికి ఎవరికైన*** ఈ చివరి వాగ్దానము చెందుతుందని గ్రహించండి. ఇక్కడ మనం ఒక విషయాన్ని గమనించాలి. పెద్దలు లేక నూనె స్వస్థతను ఇవ్వటం లేదు, కాని "విశ్వాస సహితమైన ప్రార్థన" ద్వార సాధ్యమవుతుంది.

పెద్దల విశ్వాసమా లేక రోగి విశ్వాసమా స్వస్థత పరిచేది? ఇద్దరి విశ్వాసము వలన జరుగును. పెద్దలను పిలిపించుటలో రోగి తనకున్న విశ్వాసమును చూపిస్తున్నాడు. రోగికి అవిశ్వాసము వుంటే పెద్దల ప్రార్థనలు నిరుపయోగము అవుతుంది. యాకోబు వ్రాసిన ప్రార్థన ఒప్పందంలో కూడిన ప్రార్థన "ప్రార్థన ఒడంబడిక". ఇది మత్తయి సువార్తలో యేసు చెప్పినది వ్రాయబడింది (మత్తయి 18:19).

ఇద్దరు కలసి ప్రార్థన చేసేటప్పుడు అంగీకరించాలి. ఒకవ్యక్తి నమ్మి మరొక వ్యక్తి అపనమ్మకముగా వుంటే వారు ఒప్పందంలో లేరు.

మనకు తెలిసిన విధంగా అనేక వాక్య భాగాల్లో సాతానుడే రోగాలను కలుగజేసేది అని వ్రాయబడింది (యోబు 2:7; లూకా 13:16; అపొ 10:38; 1కొరింథీ 5:5 చూడండి). సాతానుడు దేవుని బిడ్డలకు కలుగజేయు రోగములను దేవుడు అడ్డుకుంటాడు అని దీని ద్వార మనకు తెలుస్తోంది. మన తండ్రియైన దేవుడు ఇహలోకములో తన బిడ్డలను ప్రేమించే తండ్రి కన్నా అధికముగా ప్రేమిస్తాడు (మత్తయి 7:11). నేను ఇంతవరకు ఎన్నడు ఏ తండ్రి తన బిడ్డలు అనారోగ్యంగా ఉండాలని కోరుకొనుట చూడలేదు.

యేసు ఈ లోకములో ఉన్నప్పుడు చేసిన స్వస్థతలు, మరియు అపొ॥ గ్రంథములో వ్రాయబడిన స్వస్థతలను చూస్తే మనము ఆరోగ్యముగా వుండటం దేవునికి ఇష్టమని తెలుస్తోంది. యేసు తరచుగా తనయొద్దకు వచ్చిన రోగులను స్వస్థపరిచాడు. వారి విశ్వాసము వారు స్వస్థపడేలా చేసిందని ఆయన చెబుతూవచ్చాడు. ఏపక్షపాతము లేకుండా యేసు అందరినీ సమానంగా చూశాడు. ఏ రోగి విశ్వాసముతో ఆయన వద్దకు వచ్చిన వారిని వెంటనే స్వస్థత పరిచాడు. అందరిని స్వస్థత పరచటానికి సిద్ధంగా ఉన్నాడు కాని వారు తమవంతు విశ్వాసం చూపెట్టాలని ఆయన కోరాడు.

## సాధారణ ఆక్షేపణలకు సమాధానాలు

దేవుని వాక్యము మీద ఆధారపడి కాదు గాని మానవుల అనుభవాలను ఆధారం చేసుకొని అతిసాధారణమైన ఆక్షేపణలు చేస్తుంటారు. సాధారణంగా ఇలా అంటుంటారు: “నాకు తెలిసిన ఒక స్త్రీ విశ్వాసముతో క్యాన్సర్ వ్యాధి స్వస్థత కొరకు ప్రార్థన చేసింది. అయినప్పటికి ఆమె మరణించింది. అంటే ఆమె స్వస్థపడుట దేవుని చిత్తము కాదు అని రుజువవుతోంది.”

దేవుని వాక్యమును బట్టి తప్ప మరి దేనిని బట్టి దేవుని చిత్తమును నిర్ధారణ చేయకూడదు. ఉదాహరణకు మనము ఇశ్రాయేలీయుల చరిత్ర గమనించినట్లయితే ఇశ్రాయేలీయులు నలువది సంవత్సరములు అరణ్యములో సంచరించారు. దేవుని వాగ్దాన భూమి పాలు తేనెలు ప్రవహించు దేశము యోర్దాను నది అవతలనే ఉన్నది కాని వారు వాగ్దాన భూమిలో ప్రవేసించుట దేవుని చిత్తము కాదు అని మనము అనుకుంటాము. కాని లేఖనములు తెలిసిన వారు ఆవిధంగా అనుకొనరు. ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలో ప్రవేశించుట దేవుని కిష్టమే కాని వారి అవిశ్వాసము వలన ఆ భూమిలో ప్రవేశించలేకపోయారు(హెబ్రీ 3:19).

ఇప్పుడు నరకములో ఉన్నవారి సంగతేమిటి? వారు పరలోకములో ఉండుట దేవుని చిత్తము, కాని వారు దేవుడు విధించిన షరతులను పాటించలేదు, పశ్చాత్తాపడలేదు, యేసు ప్రభువునందు విశ్వాసముంచ లేదు అందుచేత వారు నరకములో వుండాల్సివచ్చింది. అదేవిధంగా మనము వ్యాధిగ్రస్తులను చూచి వారి స్వస్థత విషయంలో దేవుని చిత్తాన్ని నిర్ధారణ చేయలేము. కేవలం ఒక విశ్వాసి స్వస్థత కొరకు ప్రార్థన చేసి స్వస్థత పొందనంత మాత్రాన తను స్వస్థతపడుట దేవుని చిత్తము కాదు అన్న నిర్ధారణకురాకూడదు. ఆ వ్యక్తి దేవుని షరతులు పాటించి ఉండిన యెడల అతడు స్వస్థతపొందేవాడే లేకపోతే దేవుడు అబద్ధికుడు అవుతాడు. మనము స్వస్థత పొందనప్పుడు దేవునికి స్వస్థతపడుట ఇష్టము లేదనే సాకుతో దేవుణ్ని

నిందించినట్లయితే ఇశ్రాయేలీయులకు మనకు వ్యత్యాసమేమి లేదు ఎందుకనగా వారు అవిశ్వాసముతో వాగ్దాన భూమిలో ప్రవేశించకుండ అరణ్యములో తిరుగులాడుచు అనేక మంది మరణించారు. అయిన కానానులో ప్రవేశించుట దేవుని కిష్టము కాదేమో అనుకున్నారు. మనకున్న గర్వమును మ్రింగివేసుకొని మనమే నిందితులమని ఒప్పుకునినట్లయితే మనము మెరుగైన వారముగా ఉంటాము.

నేను ఇంతకు మునుపు అధ్యాయములో విశ్వాసమును గూర్చి చెప్పినవిధంగా నమ్మకమైన క్రైస్తవులు స్వస్థతకొరకు ప్రార్థన చేసినప్పుడు వారి విశ్వాసము సన్నగిల్లిపోయే వచనములతో ప్రార్థన ముగిస్తారు, వారు ఇలా చెస్తారు, "నీ చిత్తమైతే". ఈ విధంగా ప్రార్థిస్తున్నారు అంటే వారు సంపూర్ణ విశ్వాసముతో ప్రార్థించుట లేదు లేక దేవుని చిత్తము వారికి పూర్తిగా తెలియదని బయలు పరచబడుచున్నది. స్వస్థత విషయములో దేవుని చిత్తము తేట తెల్లముగా ఉన్నది దీనిని ముందుగానే చదివాము. దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడు అని నమ్మి నీవు కోరుకున్న యెడల "నీ చిత్తము"అని అడగవలసిన అవసరత లేదు. నీ స్వస్థత కొరకు ప్రార్థనలో, "దేవా నీవు నన్ను స్వస్థత పరుస్తావని వాగ్దానము చేసావని నాకు తెలుసు, కాని ఒకవేళ నీవు అబద్ధమాడుచున్నట్లయితే అసలు నీ కిష్టమయితేనే నన్ను స్వస్థతపరచుము అని దేవుని అడిగినట్లయితే, ఇప్పుడు అడిగినది మరియు "నీ చిత్తప్రకారమే" అనునవి సమానముగా నున్నవి. కొన్ని సందర్భాల్లో దేవుడు రోగులను అనుమతిస్తాడు. ఆయనకు అవిధేయతగా ఉన్నవారిని క్రమశిక్షణలో పెట్టుటకు ఈ అనారోగ్యము కలుగ చేస్తాడు ఇది వాస్తవమే. కొన్నిసార్లు దేవుడు అకాల మరణమును కూడా అనుమతిస్తాడు. ఇలాంటి విశ్వాసులు స్వస్థపడక మునుపే పశ్చాత్తాపము పొందాలి (1కొరింథీ 11:27-32). కొంతమంది వారి దేహములను నిర్లక్ష్యము చేసి అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటారు. క్రైస్తవులు చాలా తెలివి, జ్ఞానము కలిగి ప్రవర్తించాలి. సమతూకమైన, ఆరోగ్యకరమైన ఆహారము తీసికొనుచు, మితముగా తినుచు, క్రమముగా వ్యాయామము చేయుచు మరియు తగిన విశ్రాంతిని తీసుకొనవలయును.

## రెండవ సాధారణమైన ఆక్షేపణ

"పౌలుకు శరీరములో ఒక ముల్లు వున్నది కాని దేవుడు ఆయనను స్వస్థపరచ లేదు" అను మాట తరచుగా వింటూవుంటాం.

పౌలుకు వున్న ఆ ముల్లు అతని అనారోగ్యానికి సంబంధించినదని భావించటం మతపరమైన తప్పుడు సిద్ధాంతం. ఎందుకనగా పౌలు ఖచ్చితంగా ఆ ముల్లు ఏమిటో చెప్పుచున్నాడు.

> నాకు కలిగిన ప్రత్యక్షతలు బహు విశేషముగా ఉన్నందున నేను
> అత్యధికముగా హెచ్చిపోకుండు నిమిత్తము నాకు శరీరములో ఒక
> ముల్లు నేను అత్యధికముగా హెచ్చిపోకుండు నిమిత్తము నన్ను
> నలుగ గొట్టుటకు సాతాను యొక్క దూతగా ఉంచబడెను. అది
> నాయొద్దనుండి తొలగి పోవలెనని దాని విషయమై ప్రభువును

వేడుకొంటిని. అందుకు నా కృప నీకు చాలును బలహీనత
యందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను.
కాగా క్రీస్తు శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము విశేషముగా
నా బలహీనతలయందే బహు సంతోషముగా అతిశయపడుదును
(2 కోరింథీ 12:7-9).

గ్రీకు పదము "అగ్గిలోస్" **దూత** అని అనువాదం చేయబడింది మరియు **దూత** లేక దూతలు అని కూడ దాదాపు 160 సార్లు కొత్త నిబంధనలో చూస్తున్నాము. పౌలు శరీరములో ఉన్న ముల్లు తన అహంకారము హెచ్చి పోకుండు నిమిత్తము ఉంచబడింది. కాని అది శారీరక రోగము లేక బలహీనత కాదు. ఇక్కడ మనం గమనించినట్లయితే పౌలు స్వస్థత కొరకు ప్రార్థించుటగాని లేక దేవుడు స్వస్థ పరచుటకు నిరాకరించుటకాని వ్రాయబడలేదు. ముమ్మారు సందర్భాలలో పౌలు సాతానును తన యొద్దనుండి తొలగించమని అడిగాడు కాని యేసు నాకృప నీకు చాలును అన్నారు.

ఈ ముల్లును పౌలులో పెట్టింది ఎవరు? కొంతమంది సాతానుని నమ్ముతారు ఎందుకనగా ఆముల్లునే "సాతాను యొక్క దూతగా" పిలవబడింది. కాని మరికొందరు ఆ ముల్లు పెట్టింది దేవుడని నమ్ముతారు. ఎందుకనగా ఆ ముల్లు పౌలుకు పెట్టబడింది, "తనలో ఉన్న అహంకారమును అణచివేయుటకు"

కింగ్ జేముని బైబిలు ఈ వచనమును మరొక విధంగా అనువాదం చేజిందిన "నాకు నేను హెచ్చించుకోకుండ" వుండునట్లు అని అనువాదం చేయుటకు బదులుగా నేను "అత్యధికముగా హెచ్చిపోకుండు" నిమిత్తము వ్రాయబడింది. ఇక్కడ ప్రాముఖ్యమైన వ్యత్యాసాన్ని గమనించాలి ఏమంటే దేవుడే మనము హెచ్చింపబడ కూడదు అని లేక హెచ్చింప బడుటకు వ్యతిరేకం కాదు. వాస్తవానికి దేవేడు తన్ను తాను తగ్గించుకొను వారిని హెచ్చించెదను అని వాగ్దానం చేస్తున్నాడు. పౌలు ప్రయాణమంతటిలో సాతానుడు పౌలుకు ఒక దూతను ఏర్పాటు చేసి అణగ త్రొక్కుటకు ప్రయత్నం చేస్తున్నాడు. కాని దేవుడు పౌలును హెచ్చిస్తున్నాడు. దీనిని బట్టి చూస్తే దేవుడు హెచ్చిస్తాడు సాతానుడు అణగ త్రొక్కుతాడు. అయినప్పటికి దేవుడు కొన్ని సందర్భాలను ఆయన మహిమ కొరకు ఉపయోగించుకుంటాడు. ఆయన శక్తి పౌలు జీవితంలో ఉపయోగించవచ్చు ఎందుకనగా పౌలు బలహీనుడు గనుక.

పౌలు రోగిగా ఉన్నను దేవుడు స్వస్థ పరచలేదు అనుట వాక్యానుసారంగా కూడ చాల పొరపాటు. వ్రాయబడిన వాక్య భాగంలో పౌలు శరీరములో ఒక ముల్లు గురించి వ్రాశారు కాని పౌలు తన అనారోగ్యము గురించి ఎవ్వరికి చెప్పలేదు. దేవుడు స్వస్థపరచకుండ నిరాకరించినట్లుగా కూడ వ్రాయబడలేదు. పౌలు శ్రమలన్నీ (2కొరింథీ 11:23-30) జాబితాలో లిఖించబడినవి. దీనిలో కూడ ఆయన అనారోగ్యంగా ఉన్నట్లుగా ఒక్క మారుకూడ వ్రాయబడలేదు.

## ఈ అంశంపై ఎక్కువ వివరణ

గలతీయులకు ప్రప్రధముగా సువార్తను బోధించినప్పుడు పౌలు తనకు అనారోగ్యంగా ఉన్నట్లు బలహీనముగా ఉన్నట్లు స్వయాన పౌలే చెప్పాడు కదా? పౌలు తన శరీరములో ఉన్న ముల్లు గురించి మాట్లాడుట లేదా? అని కొంతమంది పౌలు ఇచ్చే వివరణకు ఆక్షేపణలు తెలియ జేస్తున్నారు.

> మీరు నాకు అన్యాము చేయలేదు మొదటిసారి శరీర దౌర్భల్యము కలిగినను నేను సువార్త మీకు ప్రకటించితినని మీరెరుగుదురు. అప్పుడు నా శరీరములో మీకు శోధనగా ఉండిన దానిని బట్టి నన్ను మీరు తృణీకరింపలేదు, నిరాకరింప నైనను లేదు గాని దేవుని దూతవలెను క్రీస్తు యేసు వలెను నన్ను అంగీకరించితిరి. (గలతీయులకు 4:13-14)

ఇక్కడ గలతీయులకు 4:13 లో ***శరీర దౌర్భల్యము*** అను పదము గ్రీకు భాషలో ***అస్తీనియా*** దీని అక్షరార్థము "బలహీనత" ఈ బలహీనత అనారోగ్యము గురించి ఉండవచ్చు గాని అలా జరిగి ఉండనవసరములేదు.

ఉదాహరణకు పౌలు ఇలా వ్రాస్తున్నాడు "దేవుని ***వెఱ్ఱితనము*** మనుష్య జ్ఞానముకంటే జ్ఞానముగలది" (1 కొరింధి 1:25). ***వెర్రితనము*** అను పదము ఈ సందర్భములో ***అస్తీనియి*** అను పదమును వాడారు. అనువాదికులు దేవుని శరీర దౌర్భల్యము మానవుల శరీర దౌర్భల్యము కంటే ఎక్కువ గొప్పది, అని అనువాదం చేస్తే దానిలో అర్థం ఉండేది కాదు (మత్తయి 26:41 మరియు 1 పేతురు 3:7 లో కూడ చూడండి) అస్తీనియా అనుపదము ఆత్మ బలహీనత గాని శరీర దౌర్భల్యము లేక శారీరక అనారోగ్యము కాదు)

పౌలు గలతీయ ప్రాంతానికి ప్రయాణమై వెళ్ళినప్పుడు అక్కడ అనారోగ్యము ఉన్నట్లు మనకు అపోస్తలుల కార్యములో వ్రాయబడలేదు. పౌలు రాళ్ళు రువ్వి చనిపోవుటకు వదిలివేయబడెను. కాని పౌలు చనిపోయి మరల లేచినట్లు వ్రాయబడలేదు. చనిపోయాడను కున్నారు అంతేగాని ఆయన అద్భుతంగా స్వస్థత పడలేదు. (అపో 14:5-7, 19-20) ఖచ్చితంగా పౌలు శరీరము నలుగ కొట్టబడింది. చాల దారుణమైన పరిస్థితిలో ఉండి ఉండవచ్చు. శరీరమంత గాయములతో చనిపోవుటకు సిద్ధముగా వున్నాడు.

గలతీయలో పౌలుకు శరీరక అనారోగ్యములేదు. కాని విన్నవారికి ఒక పరీక్షలా వుంది. రాళ్ళు పెట్టి కొట్టినందున తన శరీరము చాల బలహీనతగా ఉన్నది. ఈ ఉత్తరం వ్రాసే సమయములో గలతీయులకు వ్రాసిన పత్రికలో గలతీలో జరిగిన విషాద అనుభవం ఆ చిత్రహింసలు ఇంకా జ్ఞాపకమున్నవి, ఎందుకంటే ఆయన ఈ దిగువ మాటలలో తన పత్రికకు అంతిమ పలుకులు పలుకుచున్నాడు.

> నేను యేసు యొక్క ముద్రలు నా శరీరమందు ధరించియున్నాను ఇకమీదట ఎవడును నన్ను శ్రమపెట్టవద్దు (గలతీ 6:17).

## మరొక ఆక్షేపణ: "దేవుని మహిమ కొరకు నేను శ్రమపడుచున్నాను."

ఈ అక్షేపణ లేవనెత్తే వారు లేచిన లాజరు సంఘటన ఆధారముగా తీసుకొని మేము రోగముతో శ్రమపడుచున్నది దేవుని మహిమకొరకు అని చెబుతుంటారు. లాజరును గూర్చి యేసు ఇలా అన్నారు.

> యేసు అది విని యీ వ్యాధి మరణము కొరకు వచ్చినది కాదు గాని
> దేవుని కుమారుడు దానివలన మహిమ పరచబడునట్లు దేవుని మహిమ
> కొరకు వచ్చినదనెను(యోహాను **11:14).**

దేవుడు లాజరు వ్యాధివలన మహిమ పరచబడుచున్నాడని యేసు చెప్పుటలేదు గాని లాజరు స్వస్థత పొందిన యెడల మరియు లాజరు మరణమునుండి పునరుత్థానము పొందిన యెడల దేవుడు మహిమ పరచ బడతారు. మరొక మాటలో చెప్పాలంటే, రోగము అంతిమ ఫలితము మరణం కాదు గాని దేవుడు మహిమ పరచబడతాడు. దేవుడు స్వస్థత పొందిన వానిని బట్టి మహిమ పరచబడతాడు, వ్యాధితో, రోగముతో ఉన్నవారిని బట్టికాదు. (మత్తయి 9:8 15:31 లూకా 7:16 13:13 మరియు 17:15, స్వస్థత దేవునికి మహిమ తెచ్చింది).

## మరొక ఆక్షేపణ: "మిలేతుములో జబ్బుగా వున్న త్రోఫిమస్‌ను వదిలేసానని చెప్పాడు"

నేను జర్మనీ దేశంలో ఒక పట్టణములో ఉన్నప్పుడు వ్రాసిన పంక్తి ఇది. నేను అమెరికా దేశంలోని స్వస్థలము నుండి బయలుదేరినప్పుడు నేను అనేక మంది రోగులను విడిచి వెళ్ళాను. ఆసుపత్రిలో ఉన్న అనేక రోగులను విడిచి వెళ్ళాను. అంత మాత్రాన వీరందరు స్వస్థత పడకూడదని దేవుని ఉద్దేశ్యం కాదు. అనేకమంది రక్షణ పొందని వారిని పౌలు విడిచి వెళ్ళాడు మరి వారి సంగతేమిటి? వారందరు స్వస్థత పడుట దేవునికిష్టం లేదని నిరూపిస్తుందా? కానేకాదు.

## మరొక ఆక్షేపణ: "నేను యోబు వంటి వాడిని"

నేను యోబువంటి వాడను. దేవునికి స్తోత్రము యోబు జీవిత చరిత్రలో అధిక భాగంలో యోబు స్వస్థత పడినట్లుగా వ్రాయబడింది. యోబు రోగముతో ఉండుట దేవునికి ఎంతమాత్రం ఇష్టంలేదు మరియు మనం వ్యాధులలో ఉండుట దేవునికి ఇష్టంలేదు. స్వస్థపరచుట ఎల్లప్పుడు ఆయన కిష్టమేనని యోబు జీవిత చరిత్ర తెలియపరుస్తుంది.

## మరొక ఆక్షేపణ: "కడుపు జబ్బు గురించి తిమోతికి పౌలు ఇచ్చిన సలహా"

తిమోతి కడుపు బాధకొరకు మరియు తను తరచుగా అనుభవిస్తున్న బలహీనత కొరకు, కొంచెము ద్రాక్షరసము పుచ్చుకొనుమని పౌలు ఇచ్చిన సలహా మనకు తెలుసు (1తిమోతి 5:23).

వాస్తవానికి తిమోతికి పౌలు ***నీళ్ళు త్రాగుట మానివేసి,*** కొంచెము ద్రాక్షరసము తన

కడుపు బాధకొరకు మరియు తనకు తరచుగావున్న బలహీనత కొరకు పుచ్చుకోమన్నాడు. దీనిని బట్టి మనం గమనిస్తే నీళ్ళలో ఏదో లోపమున్నట్లుగా అనిపిస్తుంది. సాధారణంగా మనం కాలుష్యమైన నీరు త్రాగితే అనారోగ్యం వస్తుంది కాబట్టి అవి పుచ్చుకొనక వేరేది ఏదైన త్రాగాలి లేకపోతే మనకు కూడ కడుపు బాధలు, జబ్బులు వస్తాయి తిమోతికి వచ్చినట్లుగా.

## మరొక ఆక్షేపణ: "యేసు తన దైవత్వము నిరూపించుకొనుట కొరకే స్వస్థపరచెను"

కొంతమంది ప్రజలు యేసు స్వస్థత పరచింది ఆయన దైవత్వాన్ని నిరూపించు కొనుటకు అని నమ్మించుటకు ప్రయత్నిస్తుంటారు. ఇప్పుడు ఆయన దైవత్వం స్థిరపడింది దేవుడని నిరూపించుకున్నాడు కాబట్టి ఇక మీదట స్వస్థపరచనవసరం లేదు.

ఇది పూర్తిగా తప్పు, తప్పుడు సిద్ధాంతం. యేసు చేసిన అద్భుతములు ఆయన పరిపూర్ణంగా దేవుడని బయలుపరచబడినది.  వాస్తవమే కాని ఆయన ఈ లోకంలో పరిచర్య చేసింది అనేక మందిని స్వస్థపరచిన కారణం ఆయన దైవత్వాన్ని నిరూపించుకొనుటకు మాత్రం కాదు. అనేక సందర్భాల్లో యేసుప్రభువు స్వస్థపరచిన వారికి నీకు ఏమి జరిగిందో ఎవరు చేసారో ఎవ్వరికి చెప్పవద్దు తెలియపరచవద్దు అన్నారు. (మత్తయి 8:4 9:6 30, 12:13-16 మార్కు 5:43 7:36 8:26 లో).

యేసు దైవత్వాన్ని నిరూపించు కొనుటకు స్వస్థత పరచినట్లయితే, అదే ఉద్దేశ్యమై యున్నట్లయితే ఆయన చేసిన అద్భుత కార్యము లన్నిటిని అందరికి తెలియ చేయమని చెప్పేవాడు.

యేసు స్వస్థపరచుటలో అంతరార్థమేమిటి?  పరిశుద్ధ లేఖనములలో అనేకమార్లు వ్రాయబడింది.  అయన స్వస్థత పరిచింది వారిమీద కనికరపడి అని (మత్తయి 9:35-36, 14:14, 20:34 మార్కు 1:41 5:19 లూకా 7:13). యేసు ప్రభువు స్వస్థపరచిన కారణమేమనగా ఆయన ప్రజలను ప్రేమించాడు. వారిపై కనికరపడ్డాడు గనుక ఆయన ఈలోకంలో పరిచర్య చేసిన సమయంలో ఎప్పుడైన కనికరము కోల్పోయాడా? లేక వారి మీద ప్రేమ చల్లారిందా? లేదు!

## మరొక ఆక్షేపణ: "ఏదో ఒక కారణమునుబట్టి నేను వ్యాధితో ఉండుట దేవుని కిష్టం"

మనం చదివిన వాక్యమంతటిని బట్టి చూసినా ఇది అసాధ్యము. ఒకవేళ నీవుగాని ఎప్పుడు దేవునికి విధేయతగా ఉన్నయెడల దేవుడు నీ శరీర వ్యాధిని అనుమతిస్తాడు.  నీవు తిరిగి మారు మనస్సు పొందాలని అయినప్పటికి నీవు రోగిగా వుండుట దేవునికిష్టము కాదు. ఆయన నీవు మారు మనస్సుపొంది, తిరిగి జన్మించి స్వస్థత పొందాలని దేవుడు కోరుకుంటున్నాడు.

అదనంగా చూసుకుంటే దేవునికి నీవు రోగిగా ఉండాలనుకుంటే మరి నీవు ఎందుకు

డాక్టరుగారి యొద్దకు వెళ్ళుచున్నావు. స్వస్థత పొందాలనా? అంటే నీవు "దేవుని చిత్తానికి" వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నావా?

## చివరి ఆక్షేపణ: మనము రోగముతో బాధపడకపోయినట్లయితే మనమెలా చనిపోతాము?

లేఖనములు మన శరీరము దినదినము కృశించుచున్నది అని బోధిస్తున్నాయి అన్నది మనకు తెలుసు (2 కొరింధి 4:16). మన వెంట్రుకలు తెల్లబడుట మనము వృద్ధాప్యానికి వచ్చుట ఎవ్వరము ఆపలేము. చివరిగా మన కనుచూపు మరియు వినికిడి లోపిస్తుంది. ఇవి యవ్వన వయస్సులో ఉన్నప్పుడు పనిచేసినట్లుగా వృద్ధాప్యంలో చేయవు. మనము వేగముగా పరుగెత్తలేము. మన గుండె అంత బలముగా ఉండదు. క్రమేణ మనం క్షీణించిపోతున్నాము.

కాని ఇలా జరిగినంత మాత్రాన మనము వ్యాధితో బలహీనతలో చనిపోవాలని లేదు. మన శరీరము చాల పూర్తిగా క్షీణించిపోవచ్చును అలా అయినప్పుడు దేవుడు తన గృహానికి అనగా పరలోకమునకు విశ్వాసులను పిలిచినప్పుడు మన శరీరములో ఉన్న ప్రాణము పోతుంది. అనేక మంది విశ్వాసులు ఈవిధంగా మరణించారు. మరి నీవు యెందుకు చనిపోకూడదు?

